# ఆస్ట్రేలియాలో హైదరాబాద్ వివాహిత హత్య

- తన నివాసానికి 86 కి.మీల దూరంలో మృతదేహం

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ఆస్ట్రేలియాలోని విక్టోరియాలో తెలంగాణకు చెందిన వివాహిత దారుణ హత్యకు గురయ్యింది. శనివారం మధ్యాహ్నం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆమె మృతదేహాన్ని కనుగొన్న పోలీసులు ఈ విషయాన్ని బంధువులకు చేరవేశారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు మాదగాని బాల్‌శెట్టిగౌడ్, మాధవి దంపతుల కుమార్తె చైతన్య (శ్వేత) మాదగాని తన భర్త అశోక్‌రాజ్‌తో కలిసి విక్టోరియా రాష్ట్రంలోని పాయింట్‌కుక్ సమీపంలో గల మిర్కావేలో నివాసం ఉంటున్నది. వారికి మూడేండ్ల బాబు ఉన్నాడు. ఇటీవల భర్త అశోక్‌రాజ్, కుమారుడితో విదేశాలకు వెళ్లారు. ఈ క్రమంలో వారి నివాసానికి సుమారు 86 కిలోమీటర్ల దూరంలోని మౌంట్ పొల్లాక్ రోడ్డు పక్కన ఓ చెత్తబుట్టలో ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు విచారణ చేపట్టి చెత్తబుట్టలోని మృతదేహం మాదగాని శ్వేతదని తేల్చారు. వెంటనే రంగంలోకి దిగిన హోమిసైడ్ స్క్వాడ్ డిటెక్టివ్‌లు ఆధారాలు సేకరిస్తున్నారు. స్థానిక పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్వేత నివాసానికి వెళ్లి పలు ఆధారాలు సేకరించారు. శ్వేత చాలా మంచిదని, తమ కోసం అప్పుడప్పుడు ఆహార పదార్థాలు వండి తీసుకొస్తుంటారని, తాను చనిపోయిందంటే నమ్మలేకపోతున్నామని ఇరుగుపొరుగువారు పోలీసులకు తెలిపారు. ఈ నేపథ్యంలో శ్వేత మరణంపై ఆమె భర్తకు సమాచారం అందించిన పోలీసులు విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. భర్త, కుటుంబ సభ్యులు చెప్పే వివరాల ఆధారంగానే శ్వేత హత్య మిస్టరీ వీడనున్నది.

# తెలంగాణవాసికి అమెరికా ప్రతిష్ఠాత్మక అవార్డు

## 2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా అనిల్ బోయినపల్లి



హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): తెలంగాణవాసికి అమెరికాలోని ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. వర్జీనియాలో ఉంటున్న బోయినపల్లి అనిల్ ఇండియన్ అమెరికన్ 2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. యునైటెడ్ స్టేట్స్ స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌బీఏ) నేషనల్ స్మాల్ బిజినెస్ వీక్ (ఎన్ఎస్‌బీడబ్ల్యూ) అవార్డు-2024 గ్రహీతలను ప్రకటించింది. ఇందులో బోయినపల్లి అనిల్‌కు చోటు దక్కింది. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడిన వ్యాపారవేత్తకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. స్కై సొల్యూషన్స్ సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈవోగా ఉన్న అనిల్ వర్జీనియా రాష్ట్రం నుంచి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. వర్జీనియాకు చెందిన హెర్న్‌డాన్ కంపెనీతో కలిసి 2008లో స్కై సొల్యూషన్స్ సంస్థను అనిల్ ఏర్పాటుచేశారు. ఇది వ్యాపార సంబంధమైన అంశాల్లో సాంకేతిక పరిష్కారాలను అందించడంతోపాటు సంక్లిష్ట విధానాలను సరళీకృతం చేసే సేవలను అందిస్తుంది. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన అనిల్ కొంతకాలం సీఎస్ఎస్ఐ సంస్థలో ఆర్కిటెక్ట్‌గా హెల్త్ కేర్ పరిశ్రమలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విధులు నిర్వర్తించారు. అంతకుముందు ఫెన్నీ మే, హారిస్ కార్పొరేషన్‌లో కూడా పనిచేశారు. ఎన్ఎస్‌బీడబ్ల్యూ అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 28, 29 తేదీల్లో వాషింగ్టన్ డీసీలోని వాల్డోర్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో జరగనున్నది. ఎస్‌బీఏ అడ్మినిస్ట్రేటర్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ క్యాబినెట్‌లో సభ్యురాలైన ఇసాబెల్ కాసిల్లాస్ గుల్మాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులను ప్రదానం చేస్తారు. దక్షిణ భారతదేశంలోని మారుమూల గ్రామం నుంచి వచ్చిన తనకు ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందని అనిల్ పేర్కొన్నారు. అమెరికా వంటి గొప్ప దేశంలో ఇలాంటి ఆదరణ లభించడం అద్భుత విజయని ఆయన చెప్పారు.


BLOCKBUSTER నేడే చూడండి




సంధ్య 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ ఏ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి 70 ఏ/సి - కర్మన్‌ఘాట్ 11.30,2.30
రంగ 70 ఎంఎం ఏ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15
సంపూర్ణ 70 ఏ/సి - వనస్థలిపురం 11.15,2.00,6.15,9.15
గోకుల్ 70 ఏ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
నర్తకి 70 ఎంఎం ఏ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి ఏ/సి - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
అంజలి 70 ఏ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
ఆరాధన 70 ఏ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాక్కూరి 70 ఏ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
సప్తగిరి కాంప్లెక్స్ ఏ/సి - కాటేదాన్ 6.00,9.00
లక్ష్మీ 70 ఏ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర ఏ/సి - కర్మన్‌ఘాట్ 6.00,9.15

SUPER HIT... నేడే చూడండి




దేవి 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BLOCKBUSTER నేడే చూడండి




సుదర్శన్ 35 ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SUPER HIT... నేడే చూడండి




BLOCKBUSTER 2వ వారం




సంధ్య 70 ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని 70 ఎంఎం ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.20,2.20,6.20,9.20

GEETHA FILM DISTRIBUTORS
MYTHRI MOVIE DISTRIBUTORS LLP